నల్లగొండ

# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






2లో...

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త .ఏప్రిల్ 23

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవనంలో ఏఈఆర్వోలు, తహసీల్దార్లు, బీఎల్‌వోలుతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోపాల్గొన్న



# వందల కోట్ల విలువ చేసే ధాన్యాన్ని మింగిన.. అక్రమార్కులు

నయా

పైసా రికవరీ చేయలేకపోతున్న సివిల్ సప్లై శాఖ

రికవరీ లేకుండానే రికార్డులు మూసేస్తారా?

ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం!

అక్రమార్కులకే మిల్లర్ చార్జీలు చెల్లించేలా జారీ అయిన ఉత్తర్వులు

నిజాయితీ రైస్ మిల్లర్ల నుంచి నుంచి వెలువెత్తుతున్న విమర్శలు

డిపాల్టర్లకు షూరిటీలు పెడితే మిల్లర్ చార్జిల నిలుపువేత

లేప్రభుత్వ నిర్ణయంపై ఆగని విమర్శలువిజిలెన్స్ నివేదికలు పక్కన ..!

కుంభకోణం మీద మోనం ఎందుకు

2 లో..

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారుగా 1000 కోట్ల ధాన్యం మాయమైనట్లు విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెలుగులోకి వచ్చిన కస్టమ్ మిల్లింగ్ రైస్ కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. రైతు చెమటతో పండిన ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు చేరి, బియ్యంగా మారి ప్రజలకు చేరాల్సిన వ్యవస్థలోనే భారీగా మాయం కావడం పరిపాలనా వైఫల్యానికే కాదు, వ్యవస్థలో ఉన్న లోపాలకు అద్దం పడుతోంది. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల దర్యాప్తులో బయటపడుతున్న వివరాలు చూస్తే ఇది ఒక్కో మిల్లర్ స్థాయిలో జరిగిన అక్రమం కాకుండా, పథకం ప్రకారం నడిపిన భారీ దందాగా స్పష్టమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గల్లంతైనట్లు సివిల్ సప్లై శాఖ అంచనా వేయగా, ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ఈ దందా విలువ రూ.1000 కోట్లకు చేరువైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

జిల్లాలవారీగా పరిశీలిస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.78.16 కోట్లు, సూర్యాపేట జిల్లాలో రూ.576.71 కోట్లు, నల్గొండ జిల్లాలో రూ.271.36 కోట్ల విలువ చేసే ధాన్యం మాయం అయినట్లు ప్రాథమిక నిర్ధారణలు వెల్లడిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే 2022 23 రబీ సీజన్లో అప్పటి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం లో భాగంగా మిల్లుల వద్ద నిలువ ఉన్న 38 ,01,163 మెట్రిక్ టన్నుల ధాన్యానికి వేలంలో టెండర్ వేసింది. ఇందులో కేవలం టెండర్దారునికి 18,88,639 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే



2 లో..

# బడికి బై బై

ముగిసిన విద్యా సంవత్సరం

తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ

ఇక ఆటపాటల్లో నిమగ్నం కానున్న విద్యార్థులు

నేటి నుండి వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

2025, 26 విద్యా సంవత్సరం గురువారంతో ముగిసింది. 2025 జూన్ 12 నుంచి 2026 ఏప్రిల్ 23 వరకు పది నెలల పాటు విద్యాసంస్థల్లో గడిపిన విద్యార్థులు వేసవి సెలవులు ప్రకటించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులంతా తమ స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. ఇక ఆటపాటల్లో విద్యార్థులు నిమగ్నం కానున్నారు. 10 నెలల పాటు ఎఫ్‌ఏ, ఎస్ ఏ పరీక్షలతోపాటు స్లిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకున్నారు. ఇక వేసవి సెలవులు ప్రకటించడంతో ఆటపాటలపై దృష్టి సారించనున్నారు. పాఠశాలల చివరి పని దినమైన గురువారం



2వ పేజీలో..

# కండక్టర్ లేకుండానే బస్సులు

టికెట్ లేకుండానే ప్రయాణాలు..

ఖాళీగా తిరిగే సర్వీసులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మునగాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్



2వ పేజీలో..

# పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచాలి



**నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

:స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. సర్పంచ్ దున్న శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల కీర్తి ప్రతిష్టలను పెంపొందించేందుకు విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందని అన్నారు. గత రెండు విద్యాసంవత్సరాలుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో 100 శాతం ఫలితాలను సాధించడం పట్ల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ ను ఆయన అభినందించారు. జేఈఈ మెయిన్స్ లో కూడా ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ కావడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. పేద పిల్లలకు గురుకులాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని అన్నారు. నడిగూడెంలో గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి విన్నవించినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తూ పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. వేసవి సెలవులు అనంతరము పాఠశాలలు పున ప్రారంభం రోజునే తమ పిల్లలను పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఇంటర్మీడియట్ లో మండల స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను జూన్ లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చినందున సెలవుల్లో పూర్తి చేసేలా తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చదివే ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చగలదు

## ఆకలితీర్చే హాస్టల్లోనే విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది



**మునగాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

చదివే ప్రతి వ్యక్తి జీవితాన్ని సమాజాన్ని మార్చగలదుఅని మండల విద్యాశాఖ అధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం లో తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హాస్టల్ విద్యార్థినీల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ తో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తుందన్నారు. ఉచితంగా విద్యావసతిని అందిస్తుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. వసతిగృహ సంక్షేమ అధికారి నీలమ్మ మాట్లాడుతూ ఆకలితీర్చే హాస్టల్ గదుల్లోనే విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కావలసిన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఉచితంగా నోటు పుస్తకాలు బట్టలు పంపిణీ చేస్తూ పాలు పండ్లు గుడ్లు, శాఖాహార మాంసాహార భోజనాన్ని సమతుల్యంగా విద్యార్థులకు అందిస్తూ అన్ని రకాల వసతులతో హాస్టల్లో సకల సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు చదువుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ, పేద మధ్యతరగతి వెనకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల్ని ప్రోత్సహిస్తుందని పేద విద్యార్థులు సంక్షేమ హాస్టల్లని సద్వినియోగం చేసుకుంటూ బాగాచదువుకొని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు, అనంతరం హాస్టల్ లో తల్లిదండ్రులతో కలిసి హాస్టల్ నందు సామూహిక భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, హాస్టల్ విద్యార్థినిలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబం లక్ష్యంగానే ఘోష్ కమిషన్

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

:కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికలు తప్పుడు వివరాలపై ఆధారపడి ఉన్నాయని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినది "పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ కమిషన్‌గా మారింది" అని మండిపడ్డారు. గోష్ కమిషన్ చర్యలు పూర్తిగా కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నవేనని ఆయన పేర్కొన్నారు. బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి భయపెట్టాలనే కాంగ్రెస్ ప్రభుత్వ యత్నాలు విఫలమవుతాయని, తాము ఎలాంటి ఒత్తిడికీ లోనుకాకుండా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థుడిగా నిలిచారని విమర్శించారు. కేసీఆర్‌పై మాత్రం ప్రత్యేకంగా దృష్టి పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలు సస్యశ్యామలంగా మారి, తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై టీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. జగిత్యాలలో కేసీఆర్ నిర్వహించిన సభతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని తెలిపారు. ఈ సందర్భంగా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన లీల బిక్షంను టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, అనంతల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నలమాధ నారాయణరావు, దొడ్డి నరసింహారావు, షేక్ జలీల్, కందిబండ సత్యం, కోలా ఉపేందర్, దున్న సుధాకర్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, పుట్ట సీతయ్య, లేళ్ల లింగయ్య, రణబోతు రామ్ రెడ్డి, లేళ్ల వెంకన్న, చింతకుంట్ల వెంకటరెడ్డి, ధనియాకుల కృష్ణమూర్తి, షేక్ జలీల్, ఈకే పేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు, లేళ్ల వీరబాబు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# వైభవంగా లక్ష మల్లెల పుష్పార్చన



**నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

నడిగూడెం శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం లక్ష మల్లెలతో పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచామృతాలతో బాబావారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష మల్లెపూలతో బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణపురం గ్రామానికి చెందిన కాపర్తి వెంకటేశ్వర్లు లక్ష్మీ దంపతులు లక్షమల్ల పుష్పార్చన కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్నారు .సిరిపురం సర్పంచ్ వెంబటి రామారావు ,మణి మందిర పూజారి రాజశేఖర్ శర్మ సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎం.వి. రామా రావు, మహేష్, అప్పారావు, మోహన్ రావు, సూర్యప్రకాశరావు, దయాకర్, చి ల్లంచర్ల సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాస్ ,బోనగిరి ఉపేందర్ ,కృష్ణమూర్తి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్షమల్లెపూలల కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్న వెంకటేశ్వర్లు లక్ష్మీ దంపతులకు అదేవిధంగా ఇటీవల భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకం సాధించిన వందనపు శృతి చంద్రమోహన్లను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తీర్థ ప్రసాదాల వినియోగం అనంతరం అన్నదానం నిర్వహించారు.

# రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

చట్టసభల్లో మహిళలకు మూడవవంతు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని పాలకులు భావిస్తున్నప్పటికీ రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కూడా సబ్ కోటా ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి కోదాడ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మండవ నాగమణి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2023 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని ఇప్పుడు బిజెపి ఎందుకు డ్రామాలు ఆడుతుందని అన్నారు ఇండియా కూటమితో సహా ప్రతి పక్ష పార్టీలన్నీ ఆమోదం తెలపడంతో ఈ బిల్లు ప్రక్రియ పూర్తయిందని పాలకులకు చిత్తశుద్ధి ఉంటే 543 పార్లమెంటు స్థానాలలో మహిళలకు 33 రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కానీ 2034 వరకు ఈ చట్టం వర్తించకుండా పాలకులు మోకాలడ్డు తున్నారని, డీ లిమిటేషన్ ప్రక్రియలు అడ్డుపెట్టి నాటకాలు ఆడుతున్నారని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జనగణనలో కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని తద్వారా మహిళలు కూడా న్యాయం జరుగుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోజనాభా నియం త్ర ణ జరిగి తక్కువ జనాభా ఉన్నందున తక్కువ స్థానాలు కేటాయించి దక్షిణాలలో బిజెపికి బలం లేకపోవడంతో కేవలం ఉత్తరాది ఓటర్లతో మళ్ళీ అధికారులకు రావాలి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతోందని అందరికీ అర్థం కావడం వల్లనే ఇటీవల జరిగిన డిలిమిటేషన్ బిల్లు మహిళా బిల్లు వీగిపోయాయని ఇది ప్రతిపక్షాల విజయమ ని ప్రజా విజయమన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

పాఠశాలకు ఈ విద్యా సంవత్సరానికి గురువారం చివరి పని దినం కావడంతో మండలంలోని పాఠశాలల్లో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుపలు సూచనలు ఇచ్చారు. పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని వచ్చే విద్యా సంవత్సరం ఎక్కువ శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో పాటు మంచి విద్యాబోధన చేస్తున్నట్లు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

### ప్రతిభావంతులకు సన్మానం పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్

నాగార్జునసాగర్ ప్రభాతవా ఏప్రిల్ 23

నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మన పాఠశాల నుండి ఎస్.ఓ.ఈ,కి కేవలం ఒకరిద్దరు మాత్రమే ఎంపికయ్యేవారు కానీ ఈ విద్యా సంవత్సరంలో మన విద్యార్థులు రికార్డు స్థాయిలో 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడంలో మన బీసీ గురుకుల విద్యాలయాల సొసైటీ సెక్రటరీ సైదులు,అందిస్తున్న సహకారం మరువలేనిది.వారి ప్రోత్సాహం వల్లే ఈరోజు మనం ఇలాంటి ఉత్తమ ఫలితాలను సాధించగలిగాం,ప్రస్తుతం ఎండలు చాలా తీవ్రంగా



ఉన్నాయి,విద్యార్థులంతా ఉదయం10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలోకి రాకుండా వడదెబ్బ తగలకుండా ఇంట్లోనే ఉంటూ మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరి నీళ్ల వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి.సెలవుల్లో చదువుపై పట్టు కోల్పోవద్దు.రోజుకు కనీసం రెండు గంటలు పుస్తకాలతో గడపండి.అని ప్రిన్సిపల్ పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఏటీపీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి

పెద్దవూర, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ధన్వి కన్వెన్షన్ హాల్,సాగర్ రోడ్,కొండమల్లేపల్లి నందు మండల పరిధిలోని బట్టుగూడెం వాస్తవ్యులు అయినటువంటి నక్కల విజయేందర్ రెడ్డి లత ఆహ్వానం మేరకు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని నిఖిల్ రెడ్డి,వర్షిత్ రెడ్డిలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో నక్కల రామాంజిరెడ్డి, నక్కల నాగిరెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,నెల్లికల్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అలుగుబెల్లి ఆదిరెడ్డి వారి కుటుంబ సభ్యులు బట్టుగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:

అనుముల మండలం ముక్కామల గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రి పాలెం గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాండురంగారెడ్డిని గ్రామ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ కమిటీ సభ్యుల కోరిక మేరకు దేవాలయానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల వెంకటయ్య, మాజీ సర్పంచ్ గోనె నరేందర్ రావు, మాజీ యంపిటిసి, మాజీ సర్పంచ్ ఆడెపు కనకయ్య, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర మండలం బి.ఆర్.యస్.వి యువజన



సంఘం అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్, రవి, పోల్కంపల్లి నరేందర్ రావు, పగడాల శ్రీను, సోమగాని రవికుమార్, రాగం పెద్దశంకర్, రాగం బాలకృష్ణ, సింగారం కోటేష్, కామసాని రామకృష్ణా రెడ్డి, శిరసనగండ్ల నరేష్, అలుగుబెల్లి ఆదిరెడ్డి మరియు వెంకటాద్రి పాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



త్రిపురారం, ఏప్రిల్ 23. ప్రభాతవార్త:.

మండల కేంద్రానికి చెందిన సుంకరబోయిన నర్సింహ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో గురువారం ఆయన కుటుంబాన్ని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సిం హ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బాది త కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఆయన వెంటపార్టీ నాయకులు బైరం కృష్ణ,అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దస్తగిరి, యాదయ్య, నాగయ్య, జార్జి రవి, సైదులు,తిరుపతయ్య తదితరులున్నారు.

## భారతీయ సాంప్రదాయ కలలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 23 ప్రభాత వార్త,

ఆత్మకూర్ ఎం మండలంలో కొరటికల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినిస్టర్ ఆఫ్ కల్చర్ ద్వారా సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భారతీయ సాంప్రదాయ కలలపై నాట్యం మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం నాడు సొసైటీ అధ్యక్షురాలు చాడ మంజుల మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వర్క్ షాప్ లో భాగంగా భారతీయులకు భారతీయ ముఖ్య కలలపై అవగాహనతో పాటు అద్భుతమైన సాంప్రదాయాలు నృత్య ప్రదర్శన ఆమె అవగాహన నిర్వహించారు. అనంతరం స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు అయిపోయిన వెంటనే చాలా మంచి కార్యక్రమం ఈ సొసైటీ ద్వారా




అందించడం చాలా హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. భారతీయ శాస్త్రీయ నృత్యాలు, అయినటువంటి భరతనాట్యం, కూచిపూడి, కథాకళి లాంటి భారతీయ సాంప్రదాయ కలలను కూడా చిన్న చూపు చూడకుండా అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు వెలిమినేటి జహంగీర్, ఉపాధ్యాయులు దడిపల్లి వెంకన్న, చిన్నం స్వామి, డి రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, పి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

## నిబందనలు అతిక్రమించి నందుకు జరిమానా



తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండల పరిధిలోని జానారెడ్డి కాలనీ తండా కు చెందిన జటావత్ ప్రభాకర్ పేకాట కేసు లో నేరస్తుడిగా ఉండగా. అదేవిధంగా ఎల్లపురం గ్రామానికి చెందిన ఈరబోయిన రాజు మహిళా వేధింపుల కేసులో నేరస్తుడిగా ఉండగా వీరి ఇరువురు ని భవిష్యత్తులో ఎలాంటి కేసులల్లో ఇన్ వాల్వ్ కాకుండా సంవత్సరం పాటు సత్ ప్రవర్తనతో ఉండాలని తిరుమలగిరి సాగర్ సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ తహశీల్దార్ అనీల్ కి రాసిన లేక మేరకు బైండ్ ఓవర్ చేయనైనది. అట్టి బైండ్ ఓవర్ నిభంధనలను అతిక్రమించి సంవత్సరం లోపు మరల జటావత్ ప్రభాకర్ మరో కేసులో ఈరబోయిన రాజు మరో కేసు లో ఇన్ వాల్వ్ అయ్యినారు అట్టి బైండ్ ఓవర్ నిభంధనలను అతిక్రమించినందుకు తహశీల్దార్ ఇరువురికి లక్ష రూపాయల నగదు జరిమానా విధించి కట్టవల సిందిగా లేక సంవత్సరం పాటు జైల్ శిక్ష చేయాలి అని వారంట్ ని ఇష్యూ చేసినారు. అందుకు గాను గురువారం లక్ష రూపాయల నగదు జరిమానానను ఎస్ ఐ వీరశేఖర్ సమక్షం లో మండల తహశీల్దార్ కి కట్టినారు

# పాఠశాలల బలోపేతానికి అందరూ కలిసిరావాలి

గుండాల ,ఏప్రిల్ 23 ప్రభాతవార్త

:ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం అనంతారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సమావేశం (పి.టి.ఎం)లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో విద్యార్థుల చదువు, ప్రగతి, హాజరు, ప్రవర్తనపై తల్లిదండ్రులతో సమగ్రంగా చర్చించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయురాలు జిల్లా విద్యాధికారికి వివరించగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యార్థులను స్వయంగా ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, ప్రధానోపాధ్యాయురాలు పి. రజనీ కుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పునర్వసు, శ్వేతా రెడ్డి, సి.ఆర్.పి బసవ లింగం, ఉపాధ్యాయులు ఏ. వేణు, ఎం. సుధాకర్, తల్లిదండ్రులు రమేష్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు

## నిరక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవ్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

జిల్లాలో రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో నిరక్ష్యం వహిస్తే తీవ్ర నష్టాలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. చిన్న చిన్న లోపాల వల్లే భారీ స్థాయిలో బియ్యం రిజెక్షన్ అవుతుండటంతో మిల్లర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి సమక్షంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.సమావేశంలో ముఖ్యంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ కుఎదురవుతున్న సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు, ప్యాకేజింగ్ లోపాలు వంటి చిన్న కారణాల వల్లే బియ్యం రిజెక్ట్ అవుతుండటం మిల్లర్లను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని వెల్లడైంది. ఈ పరిస్థితుల కారణంగా కొంతమంది మిల్లర్లు బియ్యం సరఫరాకు ముందుకు రావడంలో వెనుకంజ వేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, బియ్యం రిజెక్షన్‌కు గల కారణాలను ఇప్పటికే ఎఫ్సీఐ అధికారులతో చర్చించామని తెలిపారు. మిల్లర్లు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ డెలివరీ చేయాలని సూచించారు. ఏ చిన్న నిరక్ష్యం కూడా ఆర్థిక నష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఎఫ్ సి ఐ అధికారులు కూడా స్పందిస్తూ, మిల్లర్లకు ఎటువంటి అనవసర ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాణాలకు అనుగుణంగా బియ్యం అందిస్తే రిజెక్షన్ సమస్య ఉండదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ (పౌర సరఫరాలు) హరికృష్ణ, ఎఫ్ సి ఐ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.జిల్లాలో ధాన్యం సేకరణ, బియ్యం సరఫరా ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఈ సమావేశం కీలకంగా మారిందని అధికారులు భావిస్తున్నారు

## ఆలయం లో స్వామి అమ్మవార్లకు ఘనంగా విశేష పూజలు

యాదగిరిగుట్ట ఏప్రిల్ 23 (ప్రభాత వార్త ):





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో బుధవారం సందర్భంగా స్వామి అమ్మవార్ల కు విశేష పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచామృ తాలతో అభిషేకించి పట్టు వస్త్రా లను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమానం గా అలంకరించిస్వామి అమ్మ వార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్తరాలను నిర్వహించా రు అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. సాయంత్రం వేళ స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలతో భాజభజంత్రీలతో ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింపజేసి విశేష సేవలను నిర్వహిం చారు. స్వామి అమ్మవాళ్ళ కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటచా ర్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవాచా ర్యులు,అధికారులు సురేందర్ రెడ్డి, చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో వెలకట్టలేని ఆస్తి విద్య

మునగాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :

సమాజంలో వెలకట్టలేని ఆస్తి విద్య అని తాసిల్దార్ సరిత అన్నారు.



గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రి విద్యాలయం లో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.పాఠశాల లో నిర్వహించిన పరీక్షల్లో , ఆటల్లో పాటల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థిని విద్యార్థులకు,బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, ఉషారాణి, ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీడ్రైవర్ మిస్సింగ్.....

కోదాడ, ఏప్రిల్ 23, ప్రభాత వార్త:



మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ కోదాడ పట్టణానికి చెందిన శ్రీ వీరాంజనేయ లారీ ట్రాన్స్ పోర్ట్ నందు గత కొద్దిరోజులుగా లారీ డ్రైవర్ గా పనిచేస్తూ, ఈనెల రెండవ తేదీన ట్రాన్స్పోర్ట్ కి చెందిన లారిపై డ్యూటి కి వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడం తో అతని కుటుంబ సభ్యులు గురువారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. అతని గురించి ఆ రోజు నుండి కుటుంబ సభ్యులు, బంధువులు ఈనెల 18 వరకు వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో అతని కుమారుడు వేముల మణికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తల్లాడలో బడి బాట

తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెలాఖరు నాటికి తల్లాడ హెచ్ఎం జాబిశెట్టి ప్రసాదరావు పదవీ విరమణ నేపథ్యంలో గురువారం పాఠశాల పని దినానికి చివరి రోజు కావడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ప్రధాన రోడ్లపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ కాగితాలు చల్లుకుంటూ వీడ్కోలు పలికారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాదరావు, ఉంగరాల వెంకటేశ్వర్లు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, వినయ్, పలువురు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి,ఎంపి పర్యటనను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి,ఏప్రిల్23,ప్రభాతవార్త:



నేడు కొండమల్లేపల్లి మండలంలో ఆర్అండ్‌బి,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఎంపి కుందూరి జానారెడ్డి,ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు వివిద అభివృద్ధి,శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొననున్నారని,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి కోరారు.

## మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి...

కొండమల్లేపల్లి,ఏప్రిల్23,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక నల్గొండ రోడ్డులో ఉన్న కల్వర్టు కింది భాగంలో మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు.ఎస్ఐ అజ్మీర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలో నిత్యం భిక్షాటన చేసే మతి స్థిమితం లేని ఓ గుర్తు తెలియని వ్యక్తి సరైన ఆహారం లేక వేసవిని తాళలేక ఎండ తీవ్రతతో గురువారం మధ్యాహ్న సమయంలో కల్వర్టు కింద మృతి చెంది ఉండొచ్చని తెలిపారు.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ అజ్మీరా రమేష్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతి చెందిన వ్యక్తి పట్టణంలో భిక్షాటన చేసే వ్యక్తి అని అతనికి సంబంధించిన వివరాలు ఏవీ తెలియ రాలేదని,మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే పోలీసులకు తెలపాలని సూచించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.మృతునికి సంబందించి వివరాలు తెలిస్తే, కొండమల్లేపల్లి సీఐ 8712670157 కొండమల్లేపల్లి ఎస్ఐ నెం.8712670226లకు తెలపాలన్నారు.

## సర్పంచ్ బానోత్ వేణు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



అనంతగిరి ఏప్రిల్ 23 ప్రభాత వార్త:

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సర్పంచ్ భానోత్ వేణు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం కొత్త గోల్ తండా గ్రామానికి చెందిన సీనియర్ పార్టీ నాయకుడు సర్పంచ్ భానోత్ వేణు అనారోగ్యంతో కన్నుమూశారు కాగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన వేణుకి సంతాపం వ్యక్తం చేశారు. వేణు నా చిరకాల మిత్రుడు,ఆప్తుడు, శ్రేయోభిలాషి అని అతని మృతి చాలా బాధాకరమని తెలిపారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ,తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. వేణు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేయడంతో పాటు ఎనలేని సేవలు అందించారని,సుదీర్ఘకాలంగా ప్రజా సమస్యల కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు.అదేవిధంగా సర్పంచ్ బానోతు వేణు మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి లోనై వేణు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భూక్య నారాయణ,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, చనుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య,స్టేట్ మీడియా కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్,మొగలైకోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి,కాంగ్రెస్ యూత్ నాయకులు నాగుల్ మీరా,చనుపల్లి గ్రామ శాఖ ముస్కు మధుసూదన్ రెడ్డి,బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధారావత్ సైదులు,గొండ్రియాల గ్రామ శాఖ గొట్టేముక్కల బాబురావు,అదేవిధంగా మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో చలివేంద్రం...



చండూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చండూరు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో చలికేంద్రంను మున్సిపల్ కార్యాలయంముందు గురువారం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో జంతువులు,పక్షుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంక్‌లవద్ద నీటి తొట్టెలు ఏర్పాటు చేశారు.విపరీతంగా ఎండలు ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చుటకై,డీహైడ్రేషన్,హీట్ స్ట్రోక్ వంటి సమస్యలను నివారించుటకోసం వీటిని ఏర్పాటు చేశారు.ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం,కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు,జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,కోడి సుష్మవెంకన్న,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్,మొగుదాల సత్తమ్మ వెంకన్న,వార్డ్ ఆఫీసర్స్ జి.శ్రీరాములు,బి. సాయిరాం,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్‌రెడ్డి,వాటర్ మెన్స్ ,బిల్ కల్లెక్టర్స్ ,ఎలక్ట్రిషియన్స్ ,కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వర్కలా అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



చింతపల్లి,ఏప్రిల్23,ప్రభాతవార్త:

మండల పరిధిలోని వర్కలా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పోషణమాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయాలు,పండ్లు, పప్పుదాన్యాలు,గుడ్లు వంటివాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సీడీపీఓ సక్కుభాయ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే అభినందనలు తెలియజేసి పోషకాహారం గురించి వివరించి మాట్లాడారు.పోషణ లోపాలవల్ల చిన్నపిల్లలకు రక్తహీనత,బరువు తగ్గుట,ఎదుగుదలలో లోపం వంటి సమస్యలకి గురి అవుతున్నారన్నారు.పిల్లలకు సరైన పోషక పదార్థాలు అందించాలన్నారు.గర్భిని స్త్రీలు ఐరన్ కాల్షియం మాత్రలు తీసుకోవాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరు పోషకాహారం పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలని,చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ,ఆశ వర్కర్,అంగన్వాడీ టీచర్స్ పుణ్యాలు,ఆయా,పిల్లల తల్లితండ్రులు,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.




## నెల్లిబండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ వేముల

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 23,**

నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రం లోని నిల్వల గురించి ఆరా తీశారు. రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు కేంద్రంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా



ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవం కరపత్రం ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 23**



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. గురువారం ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మహోత్సవ కరపత్రికను ఆవిష్కరించి ప్రజలు అధిక సంఖ్యలో కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు .ఈ కార్యక్రమం ఏప్రిల్ 29 నుంచి మే 1, 2026 వరకు మూడు రోజుల పాటు జరుగుతుంది. మొదటి రోజు 29న అంకురార్పణ, పుణ్యాహ వచనం, గణపతి పూజలు, యాగశాల ప్రవేశం, రెండవ రోజు 30 న ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాలు, మూడవ రోజు మే 1న ప్రధాన కార్యక్రమమైన ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించబడుతుంది. అనంతరం మహాపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ,అన్నప్రసాదం కార్య క్రమాలు జరుగుతాయి. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్,యాద వెంకన్న,పసునూరి దయాకర్, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,సట్టు సత్తయ్య, పులెమ్ల అచ్చాలు ,పాశం శ్రీనివాస్ రెడ్డి, ఐతారాజు యాదయ్య, ఇదుకుల్ల భిక్షమయ్య, పుల్లెమ్ల శ్రీనివాస్,రాధారపు భిక్షపతి,వేముల నర్సింహా, చల్ల వాసుదేవ, అలంపల్లి కిషన్, సామ కొండల్ రెడ్డి, మాదాసు నర్సింహా, పసునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

### పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చింతపల్లి లక్ష్మమ్మ, మోర అనిత ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చులకు సంబంధిత బిల్లులతో బాధితులు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వద్ద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో చింతపల్లి లక్ష్మమ్మకు రూ. 28వేలు, మోర అనితకు రూ. 24,400 విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను గురువారం పెద్దకాపర్తి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్



లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ..ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, సాగర్ల నాగరాజు, మర్రి హరీష్ రెడ్డి, జెల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెకు విస్తృత మద్దతు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 23**





నార్కెట్‌పల్లి బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు విస్తృత మద్దతు లభిస్తుంది. గురువారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బిఆర్ఎస్ పార్టీ తరఫున సమ్మెలో పాల్గొని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కూడా సంఘీభావం వ్యక్తం చేశారు.అధికార దాహంతో, అబద్ధాలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిసి రక్షణ, సమస్యల పరిష్కారాల కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆర్టిసి కార్మికులకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేకల కరుణాకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ గౌడ్, అమనగంటి ఐలయ్య, పళ్ళ అశోక్,ఆర్టీసీ కార్మికులు కొప్పు యాదగిరి, లింగాల గోపాల్, బోయపల్లి నాగభూషణ్ తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## ఆర్ టీ సి కార్మికుల సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**చిట్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో ఆర్ టీ సి కార్మికులు చేస్తున్న సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ తెలిపారు. గురువారం చిట్యాల లో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మద్దతు తెలిపి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా అని చెప్పి నేడు గద్దెనెక్కి వారి సమస్యలను పట్టించు కోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేసి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, పట్టణ కార్యదర్శి అవిశెట్టి కిరణ్ మండల ఉపధ్యక్షులు కూనూరు గణేష్, గోలి సాయి కిరణ్, కొంపల్లి భరత్, రామలింగం తదితరులు ఉన్నారు.

## శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 23,**



నకిరేకల్ మండలంలోని శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా యానాల యాదగిరి రెడ్డితో పాటు పలువురు ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన యానాల యాదగిరిరెడ్డి, ధర్మకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం చైర్మన్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజితశ్రీనివాస్, సర్పంచ్ రాఘవులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు యాక్టివిటీ బుక్స్ పంపిణీ

**కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త,** మల్లారం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకి రాబోయే ఎండా కాలం సెలవుల సందర్భంగా ఇంటి వద్ద రోజుకు కనీసం ఒక గంట సేపు ఉల్లాస,సృజనాత్మక, విద్యా, వినోదాత్మక విషయాలపై గడపడం కోసం 50 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. దీనికోసం స్పెషల్ యాక్టివిటీ బుక్స్ ను ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో విద్యార్థులకు అందించారు. దీనిలో మ్యాథమెటిక్స్, ఎన్విరాన్మెంట్, జాగ్రఫీ జువాలజీ, లేటరల్ థింకింగ్, క్రియేటివిటీ, కలరింగ్, పజిల్స్, క్విజ్ మరియు డ్రాయింగ్ లాంటి యాక్టివిటీస్ ఉంటాయి. ప్రతిరోజు విద్యార్థుల యొక్క యాక్టివిటీస్ ని ఉపాధ్యాయులు హోంవర్క్ వాట్సప్ గ్రూపు ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు సమ్మెటి తిరుమలేష్ గౌడ్, ఉపాధ్యాయులు షరీఫుద్దీన్ తెలిపారు. పాఠశాల పునః ప్రారంభం రోజు...ఈ అన్ని యాక్టివిటీస్ లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు రూ.2వేల నగదు బహుమతిని ఇస్తామని సర్పంచ్ పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్ ప్రకటించారు.



# ఖాజీ రామారం గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభం

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

## డిఎస్పీ శివరాం రెడ్డి



**నల్గొండ రూరల్ ఏప్రిల్ 23, ప్రభాత వార్త:** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో రూ. 1.30 లక్షలతో 10 సీసీ కెమెరాలు తిప్పర్తి ఎస్సై వి.శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి హాజరై గ్రామ సర్పంచ్ సల్వాది సైదులు, గ్రామ కార్యదర్శి రాజేశ్వరి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, జీనేక్స్ సీడ్స్ కంపెనీ డైరెక్టర్ సుంకరి వెంకటేశ్వర్లు గౌడ్, ఉప సర్పంచ్ సుంకరి సుమలత మోహన్ రావు, గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని, ఇప్పటికే పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరం జరిగినపుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పెద్ద నేరాలను కూడా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలందరినీ ఆయన అభినందించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత: డిఎస్పి శివరాం రెడ్డి హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే ప్రమాదాలు జరిగి మరణించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే లాగా ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలను డీఎస్పీ కోరగా నల్గొండ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, జీనేక్స్ సీడ్స్ కంపెనీ డైరెక్టర్ సుంకరి వెంకటేశ్వర్లు గౌడ్ స్పందించి త్వరలోనే గ్రామ సర్పంచ్ గ్రామ ముఖ్య నాయకుల అందరితో కలిసి గ్రామంలో ప్రతి ఒక్కరికి హెల్మెట్ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులను గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, జీనేక్స్ సీడ్స్ కంపెనీ డైరెక్టర్ సుంకరి వెంకటేశ్వర్లు గౌడ్, గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సుంకరి శ్రీనివాస్, పాలకూరి యాదయ్య, దండంపల్లి సైదులు, పాలకూరి దశరథ, దొనకొండ రవికుమార్, నకరేకంటి సైదులు, బుల్లెదు రమేష్, వార్డు సభ్యులు గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి : జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఏప్రిల్ 23




గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉంది. సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. పనిలో అవరోధాలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షిని ఉదాహరణగా చెపుతారు . అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సన్నఘ తరఫున పని కల్పిస్తాం. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు . సగరం సంగం లోఅర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. అర్హులైన సగరులు పథకాల కోసం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో పరిశీలించి, అర్హులకు ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిర్మాణరంగంలో పనిచేస్తున్న సగరులు, కార్మికులు లేబర్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే అనుకోని సంఘటనల సమయంలో సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది . సగ్నర సంఘం తరఫున అర్హుల జాబితా అందిస్తే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సగర, బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవయ్య, సగరం సంగం అధ్యక్షులు రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సగర, జిల్లా కార్యదర్శి కరుణాకర్ సగర, తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ టిడిపి రాజ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా సాగర సంగం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కొనసాగింపు....

## డిపోకే పరిమితమైన బస్సులు.

రెండో రోజుకు చేరిన ఆర్టీసీ సమ్మె..

దేవరకొండలో నిలిచిన బస్సు చక్రం.



**దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :** రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సమ్మె బాట పట్టడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. గురువారం తెల్లవారుజాము నుంచే కార్మికులు దేవరకొండ డిపో గేటు వద్ద బైఠాయించి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటానికి తెలంగాణ జాగృతి నాయకులు సంఘీభావం ప్రకటించారు. సమ్మె శిబిరం వద్దకు చేరుకుని కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# ఇసుక రిచ్లను సద్వినియోగం చేసుకోవాలి

## మండల తహాశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్

**డిండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త,** మండలంలోని వావిల్ కోల్ గ్రామంలో ఇసుక రీచ్ నీ అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ నల్గొండ, డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తో కలిసి మండల తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు,వివిధ ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలు చేపట్టుటకు తెలంగాణ ప్రభుత్వం మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా ఇసుకను సులభంగా బుక్ చేసుకునే అవకాశం కల్పించిందని, కావున ఇట్టి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పరమైన నిర్మాణాలు,ప్రైవేటు నిర్మాణాలు ఇసుక బుక్ చేసుకునే వారి గ్రామాల దూరాన్ని బట్టి అమోంట్ నీ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, కావున ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు అందరూ వినియోగించుకోవాలని తహశీల్దార్ సూచించారు.

నల్లగొండ వార్త

# అకాల వర్షాల వల్ల నేల రాలిన వడ్లు

పరామర్శించిన బీజేపీ ప్రతినిధి బృందం.

నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం

చెల్లించాలని డిమాండ్.



**దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలోని పర్వత రావు చెరువు వెనకాల 1500 ఎకరాల వరి సాగు ధాన్యాన్ని పండించిన రైతులను పరామర్శించిన బీజేపీ ప్రతినిధి బృందం. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వారికి ధైర్యం చెప్పింది. ఈ సందర్భంగా బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు చాలా బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం ప్రకటించాలని, రైతులకు సరైన మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తక్షణ సహాయం అందించాలన్నారు. రైతుల సంక్షేమం కోసం బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని హామీ ఇచ్చారు. రైతులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, రూరల్ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్, బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, ఉపాధ్యక్షులు కాసుల శంకరయ్య, చండీశ్వర్ ,రెడ్డి శంకర్ గంజి హరి,చిత్రం ఉదయ్, అప్పం అజయ్ ,జూలూరు శ్రీను, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.

**దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :** దేవరకొండ మండలంలోని రత్య తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ఇందిరమ్మ ఇల్ల పథకం లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఇల్లు పెద్ద ఆస్తి అని ఇలాంటి పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధి దారులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 25న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



:ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఏప్రిల్ 25 న ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని గురువారం రోజున మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ గాడి శ్రీనివాసు సందర్శించి అనంతరం మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార, తట్ట పారా ,కొడవలి గొడ్డలి,వంటి పనిముట్లను ఇవ్వాలని పని దగ్గర త్రాగునీరు,నీడ,కోసం టెంట,మెడికల్ కిట్టు వంటి సౌకర్యము కల్పించాలని అన్నారు.నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలను చట్టప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింకు ఆన్లైన్ పేమెంట్ కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని అన్నారు.ఫీల్డ్ అసి స్టెంట్లకు,పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం తో పాటు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు కూలి ఇవ్వాలి అని అన్నారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు శ్రీరాములు, డి సబిత సత్య,లక్ష్మి కె.ప్రసన్న,బోయిని కమలమ్మ,అండాలు, అండాలు,పొన్నాల పెంటమ్మ, వడ్ల సుగుణ,దేవరుప్పల నరసమ్మ, పొట్టమైసమ్మ, పంజాల సుశీల,సుక్క పద్మ, పంజాల ప్రమీల,పొట్ట పెంటమ్మ,బింగి జంగమ్మ, పొన్నాల రాములు,కొలిశెల్కి శ్రీను,దేవరపల్లి కృష్ణవేణి, పేర బోయిన పావని,బింగి లావణ్య,బుక్య లక్ష్మి ,కవిత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలి

**:సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**

**రామన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందిస్తేనే శక్తివంతంగా తయారవుతారని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గురువారం మునిపంపుల అంగన్వాడి సెక్టార్ పరిధిలో పోషణ పక్వాడ దివాస్ సందర్భంగా పిల్లలు, గర్భిణీలు బాలింతలకు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోషకాహారం అంటే ఖరీదైన ఆహారం కాదని, మన గ్రామాల్లో లభించే పప్పులు,కూరగాయలు, పండ్లు, పాలు, ఆకు కూరలు వంటి పదార్థాలు సరైన మోతాదులో తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించొద్దని సూచించారు.గ్రామంలో ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్లు స్థానికంగా లభించే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రచ్చ వేణు, గ్రామ ఉపసర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, అంగన్వాడీ టీచర్లు బద్రుని సాబేరా,బాదె మంజుల, యాదాసు శోభ, ఏలూరు అనిత, ఆశా వర్కర్లు మామిండ్ల లక్ష్మి, గాదె అలివేలు, ఏఎన్ఎం కార్యకర్తలు, మునిపంపుల సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు,, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కె.సి.ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రామన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవా**



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పి.సి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ కె.సి.ఆర్, హరీష్ రావుల పై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్ష వ్యక్తం చేస్తూ గురువారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు స్థానిక సుభాష్ సెంటర్లో కే.సీ.ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అని ఆ పార్టీ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం అన్నారు. అనంతరం కె.సి.ఆర్ అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, పల్లివాడ, సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎం.డి ఆమీర్ ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్కె చాంద్ ,యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, నాయకులు బొడ్డు అల్లయ్య, జాల అమరేందర్ రెడ్డి, బొలుగుల కృష్ణ, నల్ల సైదులు, బొడ్డుపల్లి రాజు, ఆవుల శ్రీధర్, కూనూరు లింగస్వామి, అంతటి మల్లేశం, ఎండి మోసబ్ ,శివరాత్రి కుమార్, పందుగ వెంకన్న, మెడబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పేరుకే ప్రారంభోత్సవాలు ఇంతవరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం శోచనీయం

**ప్రభుత్వంపై మండిపడ్డ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి**

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 23 ప్రభాతవార్త,**

ఆత్మకూరు ఎం మండలంలో సుమారు పది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇంతవరకు కొనుగోలు చేయకపోవడం శోచనీయమని రైతుల శాపాలు ప్రభుత్వానికి తగులుతాయని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం నాడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కాంటా, బార్దాన్ లేకపోవడం శోచనీయమని ఆమె ఆరోపించారు. రైతుల పై కక్షగట్టి ధాన్యం కొనుగోలు చేయకపోవడం పై నిర్లక్ష్యం చేయడం ఆమె విమర్శించారు. 6 నుండి 8 కిలోల వరకు తరుగు తీసేస్తున్నారని ఆమె ఆరోపించారు. వెంట వెంటనే తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రెండు కమిషన్లకు చెయ్యి చాపి వసూలు చేస్తున్నారని ఆరోపించారు కాలేశ్వరం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలపై కమిషన్ కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అని ఆరోపించారు. కాలేశ్వరం నీళ్లు మల్లన్న సాగర్ కు, బురియాల గాని కాలువ కు, వచ్చే రిజర్వాయర్కు , వస్తున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ పై తప్పుడు మాటలతో నోటికి వచ్చిన తీట మాటలు మానుకోవాలని ఆరోపించారు. ఈ సమావేశంలో సర్పంచ్ బి సు ధనలక్ష్మి చందర్ గౌడ్, బి ఆర్ ఎస్ మహిళా మండలి అధ్యక్షురాలు సోలిపురం అరుణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, మండల నాయకులు కాలే మల్లేష్, గజ్జెల్లి శంకర్, నాతి రాజు, అజీముద్దీన్ ,సుంకరి పరశురాములు, యాదగిరి, ఉపేందర్, అబ్బ సాయిలు, మజ్జిగ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు






## బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జికి ఘన సన్మానం

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



హుజుర్నగర్ కి బదిలీపై వెళ్తున్న అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్యాంసుందర్ ను భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నినంగి విద్యాసాగర్ అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు,అదనపు న్యాయమూర్తి ముక్తిదా,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ ఉషశ్రీ లు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ ప్రతి ఒక్కరికి సహకరిస్తూ, సలహాలు ఇవ్వడం నైజాం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి, ప్రధాన కార్యదర్శి మేడబోయిన యాదగిరి,సీనియర్ న్యాయవాదులు ఎస్ శ్రీకాంత్, పి. లింగారెడ్డి, జి బాబురావు, బొమ్మ వెంకటేష్, హరినాథ్, పాశం శ్రీధర్, నాయకం రమేష్, పదాల శ్రీనివాస్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు 15 దరఖాస్తులు

**మోత్కూర్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



మోత్కూర్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల దరఖాస్తుల చివరి రోజు వరకు 15 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. గురువారం అయిన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ నాలుగు కో ఆప్షన్ సభ్యులకు గాను 15 దరఖాస్తులు రాగా రెండు మైనార్టీ కోఆప్షన్ సభ్యులకు ఐదు దరఖాస్తులు వచ్చాయని, ప్రత్యేక పరిజ్ఞానం మరియు అనుభవం కేటగిరి కింద రెండు కోఆప్షన్ ఉండగా 11 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈనెల 24 నుండి 26 వరకు దరఖాస్తుల పరిశీల ఉంటుందని 27వ తేదీన తుది జాబితా ప్రకటించి తదుపరి మున్సిపల్ సమావేశం రోజున కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక ఉంటుందని తెలిపారు

## మాదకద్రవ్యాలు ఉపయోగించడం పై అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఇంద్రానగర్ కాలనీలో న్యూ హోమ్ సంస్థ వారి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు ఉపయోగించడం పై ఎంత ప్రమాదము అవగాహన కార్యక్రమం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు.



## యువత ఆర్థికంగా బలోపేతం కావాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ (డిడియు ) పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత యువత ఆర్థికంగా బలోపేతం కావాలని బీజేపీ కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు అన్నారు. విస్డమ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులకు గురువారం ఆమె వెల్కమ్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు చిలుకూరి శ్యామ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు 3 నెలల వ్యవధితో హాస్టల్ వసతితో కూడిన నర్సింగ్, డేటా ఎంట్రీ, స్పోకెన్ ఇంగ్లీష్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. హాస్టల్ సదుపాయంతో ఉచిత శిక్షణల ద్వారా అభివృద్ధి చెంది వారి కుటుంబాలకు ఆసరాగా



ఉండాలన్న లక్ష ్యంతో ప్రధాని మోదీ ఈ పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మేడి నవీన్, సంస్థ ప్రతినిధులు సైదా చారి, రేణుక, వరుణ్, పూజ, సునీత, స్వర్ణలత, సుధా తదితరులు పాల్గొన్నారు

# రెండో రోజు కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

**కార్మికుల నిరసనలు ప్రయాణికుల ఇబ్బందులు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజు కొనసాగింది. మిర్యాలగూడ డిపో పరిధిలో సుమారు 300 మంది కార్మికులు తమ విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని అంత వరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. సమ్మె కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం కాగా వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేందుకు వచ్చిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బస్టాండు ప్రాంగణంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. నిరసన కార్యక్రమంలో మిర్యాలగూడ డిపో జేఏసీ చైర్మన్ జి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బి వై కోటయ్య, కన్వీనర్ ఏం సోమయ్య, కోకన్వీనర్లు బి మహేందర్ రెడ్డి, ఎం సైదయ్య, కృష్ణయ్య కోశాధికారి బీసీ శేఖర్, సైదమ్మ, చంద్రకళ, మెర్సి, కడియం రమేష్, పాండు రంగయ్య తదితరులు పాల్గొనగా సమ్మెకు సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్,



టిఆర్ఎస్ నాయకులు ఎండి షోయబ్, ఆయిల వెంకన్న, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మాల మహానాడు మద్దతు: డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మాల మహానాడు నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. ప్రజా రవాణా లో విశేష సేవలు అందిస్తున్న కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చూపాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రవి డిమాండ్ చేశారు

## యూరియా యాప్ రద్దు కోరుతూ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు.

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23. ప్రభాతవార్త:.**

రైతుల పంటకు అవసరమైన యూరియా సరఫరా కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం లో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం(పిల్ )దాఖలు చేసినట్లు బారాస రాష్ట్ర నాయకులు, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తనతో పాటు నలుగురు రైతులు హైకోర్టులో దాఖలు చేసిన పిల్ ను పురస్కరించుకొని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియు ద్దీన్ తో కూడిన హైకోర్టు ధర్మాసనం రెండు వారాల్లోగా సమగ్ర కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది పాశం రవీందర్ రెడ్డి వాదనలు వినిపించారు. రాష్ట్రంలోని సుమారు 70 లక్షల మంది రైతుల వ్యవసాయ అవసరాలకు యూరియాను పొందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా సకాలంలో యూరియా రైతులకు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటంతో పాటు పంట నష్టం జరిగే



ప్రమాదముం దన్నారు. అధిక శాతం నిరక్షరాస్యులైన రైతులతోపాటు వారి వద్ద స్మార్ట్ ఫోన్ లేకపోవడం తో యూరియా యాప్ డౌన్ లో డ్ చేసుకోకపోవడం వ్యవసాయ అధికారులు, ప్రైవేట్ నెట్ సెంటర్లపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో రైతులు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి బ్లాక్ మార్కెట్లో యూరియా తీసుకుంటున్నారన్నారు. యాప్ బుకింగ్ లో చూపించిన యూరియా నిలువలు రైతులు తీసుకునేసరికి మాయమవుతున్నయ న్నారు. దీనికి తోడు ఎక్కువమంది చిన్న సన్నకారు రైతులకు ప్రభుత్వ భూమి ఉన్నందున వారికి పట్టా పాస్ పుస్తకం లేకపోవడంతో యూరియా యాప్ బు కింగ్ చేసుకోలేక పోతున్నారన్నారు. వెంట ఆంగోతు హాతీ రాంనాయక్, మట్టపల్లి సైదులుయాదవ్, వేణుగోపాలరావు, పులి జగదీష్, హమీద్ షేక్ తదితరులున్నారు

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23. ప్రభాతవార్త:.**

రైతుల సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీ రందించే లక్ష ్యంతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను నాణ్యతా ప్రమాణా లతో త్వ రిత గతిన పూర్తిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అ డవి దేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను నీ టిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఈ మల్లికార్జున, ఈ





కేశవ్ లతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని అధికారులను, గుత్తేదారులను అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని, పనుల నిర్వహణలో నిరక్ష ్యం వహి స్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. ఆయన వెంట బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొది ల శ్రీనివాస్, బాలు నాయక్, సర్పంచులు, ప్రజాప్రతిని ధులు,వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు

## మిర్యాలగూడ వార్త



## పోషణ పక్వాడ కార్యక్రమం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 23ప్రభాతవార్త** ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు నిర్వహించిన పోషణ మాసం, కార్యక్రమం లో భాగంగా గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమం లో చిన్నారులకు, బాలింతలకు,గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి తీసుకోవాల్సి న పోషక ఆహారం, తగు జాగ్రత్తలపై, స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్, ఎస్ ఐ క్రిష్ణయ్య లతో కలిసి అవహగాహన కల్పించిన సీడీపీఓ చంద్రకళ. ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రటరీ ఖాసీం,రెవిన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమ్యశ్రీ, అంగన్వాడీ సూపర్ వైజర్ లక్ష్మి ్మ, నాగమని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులున్నారు.

## రెండు దశలలో జనాభా గణన

**హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 23:**

భారతదేశం వ్యాప్తంగా రెండు దశలలో జనాభా గణన జరుగుతుందని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపాలిటీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా గణన మొదటి దశ మే 11,2026 నుంచి జూన్ 9, 2026 వరకు, రెండో దశ 2027 ఫిబ్రవరి 9 నుండి, ఫిబ్రవరి 28, 2027 వరకు జరుగుతుందని



తెలిపారు. మొదటి దశలో ఇండ్ల గణన మాత్రమే జరుగుతుందని, రెండో దశలో ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈసారి కొత్తగా ప్రజలు స్వయంగా తమ యొక్క గణనాలను జరుపుకునే అవకాశం కల్పించారని సెల్ఫ్ ఎనిమరేషన్ చేసుకునే సైట్ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీలోని 12 వార్డులను 31 బ్లాకులుగా ఏర్పాటు చేసి 170 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ను నియమించామని ఏడుగురు సూపర్వైజర్లు ఉంటారని వారు ఇంటి వివరాలను నమోదు చేస్తారని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**ఆత్మకూర్ ఎం ప్రభాత వార్త, ఏప్రిల్ 23:**



ఆత్మకూర్ ఎం మండలంలో పల్లెర్ల గ్రామానికి చెందిన సోలిపురం ముత్యంరెడ్డి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని కుమారుడు సోలిపురం ముత్యంరెడ్డి కుటుంబాన్ని గురువారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకుడు కోరే భిక్షపతి, మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి ,సోలిపురం వెంకటరెడ్డి పాల్గొన్నారు

# కోర్టులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**హుజూర్ నగర్ క్రైం ,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

హుజూర్ నగర్ న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయ పీఠానికి న్యాయ వాదులకు మధ్య సత్సంబంధాలు కొనసాగించాలని అప్పుడే న్యాయస్థానాలలో అన్ని పనులు సజావుగా సాగుతాయని ఆయన అన్నారు. న్యాయస్థానాలలో మౌలిక వసతులు , సిబ్బంది కొరత కూడా ఉన్నట్లుగా తన దృష్టికి వచ్చిందని ఆ సమస్యలను స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సాముల రాంరెడ్డి సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. కోర్టు సిబ్బందికి న్యాయవాదులకు మధ్య ఏదైనా సమస్య ఉత్పన్నమైతే దాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తానని ఆయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. మొదటగా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును ప్రోటీన్ స్పీకర్ గా ఎన్నుకోవడంతో ఆయన బార్ అసోసియేషన్ కార్యవర్గము చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లు ఎన్నికలలో గెలిచిన కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా నారపరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జక్కుల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్ వి రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కోలా రమాదేవి, గ్రంథాలయ కార్యదర్శిగా ధూళిపాల శ్రీనివాసరావు, కోశాధికారిగా గొట్టే ప్రశాంత్, క్రీడల మరియు సాంస్కృతిక



కార్యదర్శిగా రామావత్ అడవి రాముడు, కార్యవర్గ సభ్యులుగా షేక్ మోలాభి, చిట్టిపోతుల రమేష్, షేక్ నాగపాష, బుడిగ నరేష్, జక్కుల నవీన్, భూక్య నాగరాజు నాయక్, నర్సింగ్ సతీష్, ల చేత ప్రోటెమ్ స్పీకర్ కాల్వ శ్రీనివాసరావు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పెద్ద ఎత్తున న్యాయవాదులు, వివిధ రంగాలకు చెందిన పుర ప్రముఖులు నూతన కార్యవర్గాన్ని శాలువా, గజమాలలు, పూలదండలు, బొకే ల తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు కార్యక్రమానికి హాజరైన వారికి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ లు, పీపీ లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




## కోదండరాముడికి పంచామృతాభిషేకాలు

**నేరేడుచర్ల ఏప్రిల్23 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా గురువారం వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు చేశారు, వేద పండితులు ఆమంచి ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పెరుగు, తెనే, వివిధ రకాల పండ్లరసాలతో అభిషేకాలు చేసి నీరాజనం మంత్రపుష్పం, పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలను సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, జెట్టి వెంకన్న, మా శెట్టిసైదయ్య, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ,పొనుగోటి జంగారావు, ఉమ్మడి సైదిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కొక్కండ్లవెంకటేశ్వర్లు రమణతదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రమణారెడ్డి ప్రమాణస్వీకారం



**నేరేడుచర్ల ఏప్రిల్ 23 ప్రభాతవార్త** హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నేరేడుచర్ల కు చెందిన రెడ్డి మల్ల వెంకటరమణారెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు, ప్రమాణ స్వీకారం చేసిన వెంకటరమణారెడ్డిని పలువురు న్యాయవాదులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నేడు ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటరమణారెడ్డిని స్థానికులు పలువురు అభినందించి భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు

## విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**నేరేడుచర్ల ఏప్రిల్ 23 ప్రభాతవార్త** విద్యార్థుల క్రమశిక్షణ, విద్యా వికాసంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని నేరేడుచర్ల మండల విద్యాధికారి ఏం బాలు, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు బదులు అన్నారు, గురువారం 202526 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా స్థానిక పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల నందు నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశంలో మాట్లా డుతూ ప్రస్తుత వేసవి సెలవుల్లో కుటుంబమే పాఠశాల కావాలన్నారు, విద్యార్థులు దుష్ప్రభావాలకు లోనుకాకుండా చూడాలన్నారు. ఆరోగ్యం, ప్రమాదాలపట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను వివరించి ప్రగతి పత్రాలను అందజేశారు, అనంతరం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పోలిశెట్టి వెంకటేశ్వర్లు సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల భాషానైపుణ్యాల సాధన దస్తూరి మెరుగుపరుచుకొనుటకు చేతివ్రాత పుస్తకాలను 50మంది విద్యార్థులకు పంపిణీ చేశారు , ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డిసైదిరెడ్డి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వర్లు, శ్రావ్య, వెంకట్ రెడ్డి భాషోపాధ్యాయులు బికోజి రామ్మూర్తి బాలు నాగమణి రషీద్ ఖాన్ నరసింహారావు ఎన్ వి అఫ్రోన్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి సాంస్కృతిక మేళా

**గరిడేపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**



వెలిదండ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం మే 3వ తేదీన సాంస్కృతిక మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మలిదశ ఉద్యమకారుల జేఏసీ కార్యదర్శి మేకల నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సాంస్కృతిక మేళ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని గ్రామ సర్పంచ్ చెనగాని సాంబయ్య తో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులను సేకరించడం కోసం ప్రజా కళాకారుల సహకారంతో వెలి దండ లో సాంస్కృతిక మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మెరుగైన విద్య వనరులను సమకూర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సాంస్కృతిక మేళా కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రముఖ సినిమా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఖాసిం పాల్గొంటారని తెలిపారు. వీరితోపాటు ప్రముఖ ప్రజా కళాకారులు వాగ్గేయకారులు, అరుణోదయ ప్రజా గాయకులు విమలక్క, ఏపూరి సోమన్న, జయరాజ్, నిస్సార్, యశ్పాల్, యోజన, నాగరాజు, కుంట శ్రీనివాస్ వంటి కళాకారులచే సంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ సాంస్కృతిక మేళా కు ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలివచ్చి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతు సహకారాన్ని అందించి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చనగాని సాంబయ్య, ఎలుగూరి నరసింహారావు, మాజీ సర్పంచ్ ఆదోరి కోటయ్య, చెనగాని వెంకన్న, గండు ఎల్లయ్య, ములకపల్లి నాగరాజు, కామల్ల శ్రీకాంత్, వెంకటి, చైతన్య, శ్రీను, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువుఏప్రియల్ 23ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

### జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు



**నేరేడుచర్ల ఏప్రిల్ 23 ప్రభాతవార్త** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబము సమాజం ఆరోగ్యంగా ఉంటుంది అని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు అన్నారు, గురువారం పోషణ పక్షంలో భాగంగా నేరేడుచర్ల2 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోషకాహారాన్ని తీసుకోవాలని ఆహారం తీసుకోవడంలో వంట చేయడంలో మెలకువలు నేర్చుకోవాలని తెలిపారు, సిడిపిఓ లిఖిత చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు, 2 వ వార్డ్ కౌన్సిలర్ యారవ లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని కోరారు, అనంతరం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి, కోఆర్డినేటర్ రాజేష్, ఏఎన్ఎం సునీత అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు గర్భవతులు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు

## శిశువుకు తొలి వెయ్యి రోజులు అతిముఖ్యం

**మేళ్ళచెరువు ఏప్రియల్ 23ప్రభాత వార్త** మండలములోని పలు గ్రామాలలో గురువారం అంగన్వాడీ కేంద్రాలలో జరిగిన పోషణ పట్వాడ్, పోషణ అభియాన్ కార్యక్రమాలలో ఐ.సి.డి.యస్. సూపర్వైజర్లు, హాభిభూనిష, త్రివేణి మాట్లాడుతూ శిశువుకు తొలి వెయ్యిరోజులు అతిముఖ్యమని గర్భం దాల్చింది మొదలు శిశువుకు జన్మనిచ్చి ఆ శిశువు 2 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు అంటే తల్లిగర్భములో ఉన్ననాటి నుంచి వెయ్యిరోజులపాటు శిశువు ఆరోగ్యం, వెంపకం అతిముఖ్యమని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ప్రతినిత్యం పోషక ఆహారములు, ఆకుకూరలు తీసుకోవటం వలన తల్లీబిడ్డ ఆరోగ్యముగా ఉంటారని అన్నారు. చిన్నారులకు తల్లిపాలు ఇవ్వాలని డబ్బాపాలు, పోతపాలు వద్దని, తల్లిపాల గురించి వివరించారు. 5సంవత్సరాలు వయస్సు నిండిన చిన్నారులు నేర్చుకున్న పలు అంశాలను ప్రదర్శించారు. చిన్నారులకు సర్టిఫికేట్లను అందచేసారు. గర్భిణీలు గర్భము ధరించగానే అంగన్వాడీ కేంద్రాలలో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా బడిబాట ప్రచారం

**రాజాపేట, ఏప్రిల్ 23 : ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని పీఎంశ్రీ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమాన్ని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారు. పాఠశాల విద్యా సంవత్సరం ప్రణాళికలు, విద్యాభివృద్ధి వ్యవస్థ, పాఠశాల మౌలిక వసతులు, పాఠశాలలో స్ఫూర్తిదాయక




కార్యక్రమాలు, ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, ప్రత్యేక స్టడీ మెటీరియల్, విద్యా క్రీడ రంగాలలో విజయాలు లతోపాటు పీఎం శ్రీ పాఠశాల ప్రయోజనాలు, పది ఫలితాల్లో 100 ఉత్తీర్ణత, ప్రతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభా కనబరిచిన విద్యార్థుల ఫోటోలతో కూడిన ప్రచార బ్రోచర్ ను రూపొందించి, ప్రతిష్టాత్మకంగా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రచార బ్రోచర్ రూపొందించడానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ సత్య ఫణీంద్ర దంపతులకు ప్రధానోపాధ్యాయులు రాజు తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మరింతమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు వీడి ప్రభుత్వ బడిలో చేరి సంవత్సరం విద్యార్థుల నమోదు శాతం పెరగనుంది.




## న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

## రెండో రోజుకు చేరిన ఆర్టీసీ కార్మికుల సమ్మె



**– యాదగిరిగుట్ట ఏప్రిల్ 23, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజూ . తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు విధులను బహిష్కరిం చారు. దీంతో జిల్లాలోని బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు సమ్మె శిబిరాన్ని సందర్శించి యాదగిరిగుట్ట డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి , ఆర్టీసీ కార్మిక జేఏసీ చేపట్టిన ఈ సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.. ఆర్టీసీ కార్మికుల సమ్మె పూర్తిగా ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని ఆమె అన్నారు. పాలన చేతగాకపోతే వెంటనే దిగిపోవాలని ఆమె అన్నారు.

## వ్యవసాయ శాఖ మిల్లర్లకు మధ్య నష్టపోతున్న రైతులు

**రాజాపేట ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం గిట్టుబాటు ధర విషయంలో రైస్ మిల్లర్స్, వ్యవసాయ శాఖ అధికారుల మధ్య భేదాభిప్రాయాలతో రైతులు నష్టపోతున్నారని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు విమర్శించారు. గురువారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో నేరుగా కలిసిన అనంతరం మాట్లాడారు. రాజాపేట మండలం లో వరి ధాన్యానికి ఏ ఈ ఓ లు ఖిఖిఏఖిఖి గ్రేడ్ అని సర్టిఫికెట్ ఇచ్చిన కాంటావేసి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లు కు తరలించి దిగుమతి చేసిన తర్వాత రైస్ మిల్లర్స్ ఖిఖిబిఖిఖి గ్రేడ్ గా గుర్తించాలని కొర్రీలు పెడుతున్నట్లు తెలిపారు. అట్టి ధాన్యాన్ని ఖిఖిబిఖిఖి గ్రేడ్ కిందనే డబ్బులు ఇస్తామని రైస్ మిల్లర్లు వారు రైతులతో తేల్చి చెబుతున్నట్టు చెప్పారు. అంతే కాకుండా ప్రతి సెంటరు తిరుగుతూ ఖిఖిబిఖిఖి గ్రేడ్ గానే సర్టిఫైడ్ చేయాలని సెంటర్ ఇన్చార్జిలను ఇబ్బంది పెడుతున్నట్లు గుర్రం నరసింహులు చెప్పారు. ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం కు గిట్టుబాటు ధర రాకుండా అన్నదాతను ఇబ్బంది పెడితే రైతులతో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ పరి పాలనలో రైతులకు స్వర్ణయుగం లా ఉండేది అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులను ఇబ్బందులు పెడితే సహించే ప్రసక్తే లేదని గుర్రం నరసింహులు హెచ్చరించారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్థానిక అధికారులందరూ రైస్ మిల్ యజమానులపై తగు కఠిన సూచనలు జారీ చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుఱ్ఱం నర్సింలు అధికారులను రైస్ మిల్ దళారులను డిమాండ్ చేశారు. ఈ విషయంపై రైస్ మిల్లర్లు వివరణ ఇస్తూ పొట్టి గింజలతో ధాన్యం ఉండడంతో ఖిఖిబిఖిఖి గ్రేడ్ ధాన్యంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు.

## గ్రామంలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి



**తుర్కపల్లి ,ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

గ్రామంలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం పంచాయతీ కార్యదర్శి నరసింహ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో 6,8వ వార్డులో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని, 6,8వ వార్డులో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులను, పెన్షన్లను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, దార్ల దుర్గయ్య, మంత్రి నరసింహ, అనిల్, మన్నెమ్మ ,గోపి సత్తెమ్మ, జేరుపోతుల కవిత, బోళ్ళ ముత్తమ్మ, నల్ల లక్ష్మి, కోట పుష్ప, దేవుని లక్ష్మీ పాల్గొన్నారు

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



**తుర్కపల్లి ,ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి ,చిన్న లక్ష్మాపురం, వెంకటాపురం ,దత్తాయి పల్లి, ఇబ్రహీంపూర్ ,గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని అన్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్ ,కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్ ,మన్నెపు రజిత తిరుపతి రెడ్డి, ఏపిఎం రమణ ,ఉప సర్పంచులు ,వార్డు సభ్యులు, సీసీలు, పాల్గొన్నారు

## వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి



**తుర్కపల్లి ,ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ సోమల వెంకటేశం అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావేశ నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వడదెబ్బ తగలకుండా ఉండాలంటే వేసవిలో మజ్జిగ, నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నందున పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలను చేర్పించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు వివిధ సహా పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సోమల కల్పన, ఉపాధ్యాయులు దేశ శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, బీరెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి,మల్లం చంద్రమౌళి, భూక్యా గోవింద్, నారి అనూష పాల్గొన్నారు.

## రాములు మృతి పార్టీకి తీరని లోటు.

**రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



రఘునాథపురం మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రఘునాథపురం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం సిద్ధిరాములు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట పార్టీ నేతలు ఉన్నారు.

## అశోక్ గౌడ్ పరామర్శ

**రాజాపేట ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం అత్తమ్మ రాజాపేటకు చెందిన గుండు అనసూర్య ఇటీవల మరణించగా మృతురాలు కుమారుడు గుండు రాజు ను, కుటుంబ సభ్యులను హైదరాబాదులోని స్వగృహంలో గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ , బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ లు పరామర్శించారు.

## ఫిలాసఫీ విభాగం మంజులకు డాక్టరేట్

**రాజాపేట ఏప్రిల్, 23 ప్రభాతవార్త**



మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన చౌటుప్పల్ ఎస్సై కృష్ణ మాల్ సతీమణి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ఫిలాసఫీ విభాగం విద్యార్థిని బాసాని మంజు లకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గురువారం పీ.హెచ్.డి డిగ్రీ పట్టా ప్రధాన చేశారు. విశ్వవిద్యాలయం ఫిలాసఫీ విభాగం అధ్యాపకులు డాక్టర్ వంశీధర్ పర్యవేక్షణలో "నేటి విద్యా వ్యవస్థ, విద్యార్థులలో విలువలు పెంపొందించడంలో దాని పాత్ర" అనే అంశంపై పరిశోధనకు గాను పీ.హెచ్.డి చేసి,గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పొందిన మంజులను రఘునాథపురం గ్రామస్తులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, బంధుమిత్రులు అభినందించారు.

## అర్వపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించిన అదనపు కలెక్టర్

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 23 (ప్రభాత వార్త):**

సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కె. సీత రామారావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం అర్వపల్లి శ్రీ లక్ష్మీ ‌ ్మనరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.అనంతరం గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. శ్రీకాంత్, దేవాలయ చైర్మన్ అనిరెడ్డి



రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, ఆర్ఐలు జలంధర్ రావు, వెంకట్ రెడ్డి, అర్చకులు పవన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సూర్యాపేట బస్టాండ్ లో పోలీసుల భారీ బందోబస్తు

**.సూర్యాపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె ఉద్రిక్తతకు దారితీసింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు బస్టాండ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎస్సైలు శివతేజ,సాయిరాం, ఐలయ్య, వెంకన్న నేతృత్వంలో భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. సమ్మె నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పహారా కాస్తున్నారు.ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా బస్టాండ్ ఆవరణలో పోలీసుల కదలికలు పెరగడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.



ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎక్కడికక్కడ బందోబస్తును కఠినతరం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది నిఘా పెంచారు. కార్మికుల ఆందోళనల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ వేణు మాధవ్ రావు



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 23 (ప్రభాత వార్త):**

మండలంలోని పర్సయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట డివిజన్ ఆర్డీఓ ఆర్. వేణు మాధవ రావు తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న సాధా బైనామా ఫైల్స్ ను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ బి. శ్రీకాంత్ మరియు సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.**

**సూర్యాపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు.ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.

## పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శిని కలిసిన మున్సిపల్ చైర్మన్

**.సూర్యాపేట, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)**

: పురపాలక పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీదేవి ని గురువారం హైదరాబాదులో సూర్యాపేట మునిసిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ భేటీలో పట్టణాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తుంది



## ఘనంగా మైనారిటీ సంక్షేమ వారోత్సవాలు

**తుంగతుర్తి .ఏప్రిల్ 23 . ప్రభాతవార్త**

ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మైనారిటీ విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించడం విద్యార్థుల అధ్యాపకుల కృషి ఫలితమేనని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మైనారిటీ సంక్షేమ వారోత్సవాలలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది సన్మానించారు, వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో ఉన్న మరుగుదొడ్లు, స్నానపుగదులను, వంట గదులను తనిఖీ చేసి పరిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం విద్యార్థుల లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్విజ్, వ్యాసరచన, పోటీలతోపాటు సాంస్కృతికప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు, ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం



నిర్వహించి పాఠశాల యొక్క అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి పట్ల చేస్తున్న కృషిని వివరించారు, వచ్చే విద్యా సంవత్సరంలో మైనారిటీ విద్యార్థులు అడ్మిషన్లు పొందే విధంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి



**మోతె, ఏప్రిల్ 23, ప్రభాత వార్త..**

గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్వాడి ఈవో లక్ష్మి ‌ ్మ సూచించారు. మండల పరిధిలోని నాగయ్య గూడెం గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషన్ పక్వాడా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పోషకాహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యకరమైన ప్రసూతికి దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ్ల చంద్రకళ, గ్రామ కార్యదర్శి సురేష్, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ‌ ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆర్ రవీందర్

**మోత్కూర్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆర్ రవీందర్ గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించిన ప్రభ జస్టిస్ ఈనెల 17న డిప్యూటేషన్ పై డిప్యూటీ సెక్రటరీగా ఇంటర్మీడియట్ బోర్డులో నియమితులయ్యారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ ఆర్ రవీందర్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏం పరశురాములు, అధ్యాపకులు కే నరసింహారెడ్డి,సిహెచ్ లింగస్వామి, ఏం సతీష్, ఏ హరికృష్ణ, ఎం మల్లికార్జున్, డి మంజుల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**రామన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



రామన్నపేట మండల కేంద్రం తో పాటు భోగారం గ్రామం లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కె. వెంకట్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గేట్ రిజిస్టర్లు, ఎంఈఓ లో జారీ చేసిన ఎఫ్. ఏ .క్యూ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోళ్లను పరిశీలించి మాట్లాడారు. కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస సౌకర్యాలను అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు. వారి వెంట స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఐకెపి ఎ.పి.ఎం ఎండి జానీ, ఆర్ ఐ డి.శోభ, జి .పి ఓ లు నరసింహ యాదయ్య లతోపాటు రైతులు ఉన్నారు

# వైద్యులు సమయపాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**
**ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**డాక్టర్ల గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం**



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ ఏరియా 100 పడకల ఆసుప త్రి ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో పలువురు డాక్టర్లు అందు బాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కొంతమంది డ్యూటీ సమయం కాకముందే విధులను వదిలి వెళ్లిపోవడంపై కలెక్టర్ వివరాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ఉన్న డయాల సిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్ లను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు విధి నిర్వహణలో సమయానికి రోగులకు అందు బాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓపి విభాగంలో సమయపాలన పాటించని డాక్టర్లను, కాంట్రాక్టు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సంబంధిత సూపరెండెంట్ కు ఆదేశాలిచ్చారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వైద్యులకు సంబంధించి పూర్తి నివేదికను అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని. సాధారణ ప్రసవాలు అధికంగా జరిగేలా గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణపై శానిటేషన్ సిబ్బందిని, నర్సింగ్ ఆఫీసర్లను అభినం దించారు.కాయకల్పలో అవార్డ్ పొందేలా కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగం, అలాగే ఓపి విభాగం, బ్లడ్ స్టోరేజి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న ఓపి బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి కాంట్రాక్ట్ సంబంధిత అధికా రులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం సిటీ స్కాన్ మిషన్ పని తీరును పర్యవేక్షించారు. టి హబ్ నిర్వహణలో ఉన్న లోపాలను అధికారులతో మాట్లాడి తక్ష ణమే సమస్యను పరిష్కరిం చాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ శ్రీనివాసులు, సూపరెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఒ డాక్టర్ రవి కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ వనజ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**బీబీనగర్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్న రావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేసింది అన్నారు. గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా తగినన్ని అందుబాటులో ఉంచాలని, తూకం యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నాణ్యతను నిర్ధారించేందుకు ప్రేమ శాతం సరైన ప్రమాణాల్లో ఉండేలా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రైతులకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ద్వారా అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా



కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమిరే శ్రీకాంత్, నాయకులు వంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వంజాల శ్రీనివాస్ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, బెజ్జంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 23, ప్రభాత వార్త:**

గత మూడు నెలలుగా గ్రామాల్లో చేస్తున్న ఉపాధి హామీ పనులకు రావలసిన కూలీ డబ్బులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముం దు ధర్నా చేసి సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ.. జనవరి నుండి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ బిల్లులు ఇవ్వడం లేదని అన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలకు పెంచాలని ఉపాధి హామీ పనికి కార్మికులను దూరం చేసే ఈ కేవైసీని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి వారు సూచించినారు. ఉపాధి హామీ పథకంలో పనిస్తున్న కూలీలకు రోజు కూలీ ఎంతనో కూడా తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, రోజు కూలీ ఎంతనో తెలియజేసే పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా వారం వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను అడిగినప్పుడు 150 నుంచి 200 రూపాయలు ఇస్తున్నారని చెప్తున్నారని మరి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలన్నా ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు పూటలా ఫోటోలు తీసే విధానాన్ని, ఐ క్యాష్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మంచినీరు టెంట్లు మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, వడదెబ్బకు మరణించిన ఉపాధి కూలీలకు 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. ధర్నా అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు కట్ట అంజయ్య కార్యదర్శి గోలి నరసింహ మరో 13 మంది కమిటీ సభ్యుల ను ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, కార్యదర్శి గోలి నరసింహ, వివిధ గ్రామాల నుండి ఉపాధి కూలీలు నాయకులు లింగస్వామి, ఒంటెద్దు రాణి, ఉదుదుల పుష్పలత, నకరేకంటి రాధిక, కత్తుల మణెమ్మ, మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోకల రాములు, నల్ల పోతు శంకరమ్మ, దర్శనం చంద్రమ్మ, రేణుక, ధనమ్మ, బ్రహ్మచారి, లింగమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

**ఎమ్మెల్యే సామేలు**

**అడ్డగూడూరు, ఏప్రిల్ 23 (ప్రభాత వార్త):**



విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. గురువారం అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5వేల నగదు బహుమతిని అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదువుతూ పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టేలా కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం మండల పరిధిలోని లక్ష్మీ ్రదేవికాలువలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సబిత, ఎస్ఓ పద్మ, ఎంపీడీవో శంకరయ్య, సర్పంచ్ చెడే అంబేద్కర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజీ, వివిధ గ్రామాల సర్పంచులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలతల ప్రకారం పనులు చేయాలి

**మోతె, ఏప్రిల్ 23 ప్రభాత వార్త.**



..ఉపాధి హామీ పథకంలో పనులను తప్పనిసరిగా కొలతల ప్రకారం నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ వేతనాన్ని పొందాలని జెడ్పీ సీఈవో శిరీష కూలీలకు సూచించారు. గురువారం మండలంలోని రాఘవపురం, హుస్సే నాబాద్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల మస్టర్లను తనిఖీ చేసి, రోజుకు ఎంత వేతనం లభిస్తున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతగా, సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కూలీలు పనిముట్లతో పనిస్థలంలో ఉండాలని, జాబ్ కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఈసీ శ్రీహరి, సర్పంచ్ శ్రీరాములు, కార్యదర్శులు సౌమ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వై టీ పీ ఎస్ లో ఏఈ పోస్టులు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు స్వాహా

**..పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

**మిర్యాలగూడ: ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**



యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఏ ఈ పోస్టులు ఇప్పిస్తానని నమ్మించి లక్షలు దండుకున్న విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. బాధి తురాలు చక్రహరి ఒకలాదేవి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని రాంనగర్ బంధం నివాసి మిడసనమెట్ల రవి అనే వ్యక్తి తాను సూర్య పత్రిక విలేకరినని, రిపోర్టర్ గా తనకు ఉన్న పరిచయాలతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో నాలుగు ఏఈ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపినట్లు పేర్కొంది. రూ. 5 లక్షలు ఇస్తే వైటీపీఎస్ ఏఈ పోస్టు ఇప్పిస్తానని చెప్పగా, బీ టెక్ పూర్తి చేసిన తన కొడుకు కి ఉద్యోగం ఇప్పించాలంటూ రవి కి రూ.4 లక్షల 75 వేల నగదుఇచ్చింది. జాబు విషయమై పలుమార్లు కోరగా త్వరలోనే జీవో కాపీలు రిజిస్టర్ పోస్టులో ఇంటికి వస్తాయని.. తొందరపడితే వచ్చే పోస్టులు రావని కాలయాపన చేస్తూన్నట్లు వాపోయింది. మోసపోయామని గ్రహించిన బాధిత మహిళ గురువారం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిడసనమెట్ల రవిని ఎవరూ నమ్మవద్దని డబ్బులు ఇచ్చి తమ లాగా మోస పోవద్దని మీడియాతో కోరింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో వేసవిలో ఉచితంగా మజ్జిగ పంపిణీ

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వ ర్యంలో గురువారం పట్టణంలోని శ్రీ రాఘ వేంద్ర సూపర్ మార్కెట్ ఎదు ట దాతల సహకారంతో నిర్వహి స్తున్న చలివేంద్రం వద్ద గుండా మహతి పుట్టినరోజు ను పురస్క రించుకొని గుండా శ్రీనివాస్ జ్యోతి దంపతులు వేసవిలో పాదచారుల కు స్థానికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాల పాటి పాపారావు మాట్లాడుతూ దాతల సహకారంతో పట్టణం లో అనేక సామాజిక ఆర్థిక చేయూత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న వాసవి, వాసవి వనిత క్లబ్ లకు మంచి పేరు తో పాటు రాష్ట్రస్థాయిలో 2025 సంవత్సరం ఉత్తమ సేవా అవార్డు పొందామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్ ఎస్ ఉప్పల రామ్ నరేష్ వాసవి క్లబ్ అధ్యక్షుడు వీరవె ల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్య దర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధి కారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షు రాలు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటే శ్వరరావు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల, కోశాధికారి ఆరేటి వెంక టలక్ష్మి వరగాని శ్రీనివాసరావు, చే పూరి అనంత రాములు, ఉప్పలం చ సతీశ్,కామిశెట్టి శేఖర్, దోర్నాల దయాకర్ కనమర్లపూడి ఆదినారా యణ, ఇరుకుల్ల దుర్గాప్రసాద్ వీర వెల్లి కిరణ్, స్థానికులు పాల్గొన్నారు

# ప్రతిభ కనపరచిన అభినాష్ నాయక్

**ప్రభాత వార్త ఏప్రిల్ 23 చందంపేట** . నల్లగొండ జిల్లా చందంపేట మండలం మానవత్ తండా,( పకీర తండా ) గ్రామపంచాయతీకి చెందిన గిరిజన బిడ్డ మూడవత్ అభినష్ నాయక్ తండ్రి రమేష్ నాయక్ నారాయణ పాఠశాల ఆదిభట్ల, ఇబ్రాహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా. సిఎన్ ఏపీఎస్ మరియు పాఠశాల లో జరిగిన అన్ని పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించి వారి తల్లితండ్రులను కలిసి ప్రోత్సహించడం జరిగింది. పాఠశాల ఏజీఎం మనోహర్ ఏవో జాన్పాల్ మరియు అకాడమిక్ డీన్ రంజిత్ వారి ఉపాధ్యాయుల బృందంతో కలసి ముడవత్ అభినాష్ నాయక్ మరియు ముగ్గురు ప్రతిభ కనపరచిన జతవాత్ ఛత్రపతి, కేతవత్ అశోక్ విద్యార్థులను వారి స్వగ్రామానికి వచ్చి సర్టిఫికెట్ అందజేశారు తల్లిదండ్రులను కలిసి సన్మానించడం జరిగింది ఉపాధ్యాయుల బృందం మాజీ జెడ్పిటిసి కేతావత్ బాలు నాయక్. స్థానిక సర్పంచ్ రమావత్ కవిత హరి నాయక్ . మాజీ ఉపసర్పంచ్. మూడవత్ రమేష్ నాయక్. తదితరులు పాల్గొన్నారు

# నేటి బాలలే రేపటి పౌరులు

సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. అనిత

**దేవరకొండ,ఏప్రిల్ 23, ప్రభాత వార్త :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. అనిత పేర్కొన్నారు. గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ మాన్యం రాములు సహకారంతో చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ నోట్ బుక్స్ తో పాటు పెన్ను, పెన్సిల్, రబ్బర్ ను విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడాతూ దేశ భవిష్యత్తులో విద్యార్థులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించా లంటే పట్టుదలతో చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, ఏజిపి నిమ్మి కంటి రమా శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సన్నాయిల ఉమా మహేశ్వర్, వనం జగదీశ్వర్, సభావత్ శ్రీకాంత్, జున్ను ఇద్దయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# గొట్టిముక్కుల సర్పంచి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం

దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :

గొట్టిముక్కల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వ హించడం జరిగింది, ఈ సందర్భంగా సూపర్వైజర్ డి.చిట్టెమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలు ప్రతినిత్యం తీసుకోవాలి అని వివరించారు, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలు సిరి,చిరు ధాన్యాలతో పాటుగా మన పరిసరాలలో దొరికే కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు తప్పకుండా తీసుకోవాలి అలాగే వేయి రోజుల ప్రాముఖ్యత గురించి,మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసులో పిల్లల మెదడు 90 శాతం అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఈ వయసులో పిల్లలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలి అప్పుడే వారి అభివృద్ధి కుంటూ పడకుండా ఉంటుదని అన్నారు.అనంతరం డిసిపియు యూనిట్ మెంబర్ అంజలి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, బాల్యవివాహాలు చేయడం ద్వారా తల్లిదండ్రులకు ప్రోత్సహించే వారికి కఠిన శిక్షలు పడతాయని,తల్లిదండ్రులు లేని అనాథ బాలలకు మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన కలిపించడం, అక్రమంగా పిల్లలను దత్తత తీసుకోవడం



ఇవ్వడం చట్టరీత్య నేరం అన్ని తెలిపరిచారు.గ్రామ సర్పంచ్ ఎరుకలి పార్వతీ వెంకటేష్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడికి పంపించాలని గర్భిణీ బాలింతలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే బాలామృతం, బాలా మృతం ప్లేసు, ఎగ్స్ అర్హులు అయినా వాళ్ల గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ తప్పకుండా వినియోగించుకోవాలని అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి అనిత ,ఉపసర్పంచ్ మాచెర్ల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షుడు ముకురోజు రాజు, అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు , చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డి కుట్రలకు చెంప దెబ్బ

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్గురి వల్లపు రెడ్డి



**ఎద్ద అడిశర్లపల్లి, 23 ఏప్రిల్ ప్రభాతవార్త:** కాలేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు సందర్భంగా ఈ రోజు ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండలం లోని అంగడిపేట మండల పార్టీ కార్యాలయంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాలేశ్వరంపై రేవంత్ రెడ్డి సర్కార్ కు అది పిసి గోషు కమిషన్ కాదని పిసిసి కమిషన్ అని ఆనాడే బిఆర్ఎస్ పార్టీ చెప్పిందని ఇది ఈరోజు తేటతెల్లమైందని అన్నారు,ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు బంద్ పెట్టి కుంగిన రెండు పిల్లర్లను రిపేర్ చేసి రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించాలి అని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కెసిఆర్ ను వ్యక్తిగతంగా దూషించడం చేస్తుందని ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను తుంగలో తొక్కిందని గతంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వం చేస్తానని మాయమాటలు చెప్పి ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను రోడ్డున పడేసిందని అదేవిధంగా వడ్లకొనుగోలు లో కొర్రీలు పెడుతుందని ఆయన అన్నా రు త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల సర్పంచులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి , రాయనబోయిన సీనయ్య. రామావత్ కిషన్ నాయక్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, టిఆర్ఎస్ నాయకులు కసిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎర్ర వంశీ బోడ నాగరాజ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు..తెలంగాణ రైతుల విజయం

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి

**దేవరకొండ,ఏప్రిల్ 23, ప్రభాత వార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ పి.సి ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు కేవలం కేసీఆర్, హరీష్ రావులకు మాత్రమే కాదని, తెలంగాణ కోటి ఎగరాల మాగాని కలను నిజం చేసిన రైతులకు దక్కిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి, కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా, కనీసం వివరణ కోరకుండానే నోటీసులు ఇవ్వడం, విచారణ పూర్తికాకముందే నివేదికను లీక్ చేయడం వంటి చర్యల ద్వారా గత ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని మండిపడ్డారు. నేటి హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం తన



కుట్రపూరిత వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఎడారి లాంటి ప్రాంతాలు కూడా పచ్చని పొలాలుగా మారాయని అన్నారు. ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూస్తున్న వారికి న్యాయస్థానం సరైన గుణపాఠం చెప్పిందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టులపై ఆరోపణాలు మానుకొని, ఇప్పటికే సిద్ధంగా ఉన్న నీటిని రైతులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సుదీర్ఘ వాదనాల తర్వాత హైకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు ప్రజల నమ్మకాన్ని బలపరిచాయని, ధర్మమే గెలిచిందని ఈ సందర్భంగా టీవీఎన్ రెడ్డి తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం.

కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ విన్నపం.

**దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657 గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం,ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తిసుకోవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657లో డిండి హైవే రోడ్ ఎల్ఐసి ఆఫీస్ వెనుక భాగాన బంజారా కాలనీ తూర్పు భాగాన కొంతమంది అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ గృహ నిర్మాణాలు చేస్తున్నారని దీనివలన ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ అవసరాలకు భవిష్యత్తులో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని అన్నారు.ప్రజా ప్రయోజనాల దృశ్య ఇట్టి భూమిని స్వాధీన పరుచుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలన్నారు. కబ్జా చేస్తున్న భూమిని పరిశీలించి సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ భూమిని కాపాడాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత,తదితరులు పాల్గొన్నారు.

